కర్నూలు | నంద్యాల
వార్త
30 జనవరి , 2024 మంగళవారం పేజీలు 4

ఆర్మ్డ్ రిజర్వు కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నంద్యాల క్రైం, జనవరి 29, ప్రభాతవార్త: వార్షిక తనిఖీల్లో భాగంగా ఆర్మ్డ్ రిజర్వు (ఏఆర్) కార్యాలయాన్ని సోమవారం జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఎస్పీకి కార్యాలయ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డీఎస్పీ రంగమునిలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలకగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలోని ఆర్ఐ స్పోర్ట్ స్, ఆయుధాగారం, సెక్యూరిటీ, రవాణా తదితర విభాగాలను, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ఏఆర్ పోలీసుల విధులు సవాళ్లతో కూడుకున్నదని రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తమ ఫిట్‌నెస్‌ను మెరుగుపర్చుకోవాలని పేర్కొన్నారు. ప్రముఖుల బందోబస్తు, పికెట్ డ్యూటీలు, ఎస్కార్ట్ డ్యూటీలు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.వెంకటరాముడు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు సుధాకర్, శ్రీనివాసులు, మంజునాథ్, ఆర్ఎస్సైలు వీరన్న, దాదా పీరయ్య, హర్షవర్ధన్‌రెడ్డి, సోమశేఖర్, కాళీశ్రీ చరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

53రోజులు జైల్లో ఉన్నావు.. అయినా బుద్ధి రాలేదు..!

- గుత్తి సభలో మా కుటుంబంపై మాట్లాడావు..
- స్కిల్ స్కాంలో జైలుకు వెళ్లావు..
- నేడు పత్తికొండలో అదే ఆరోపణ చేశావు.. ఈసారి ఎక్కడకు వెళతావో మరి..?
- చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఘాటు సమాధానం..

ఆదోని,జనవరి 29,ప్రభాతవార్త గుత్తిలో మా కుటుంబంపై అనవసరమైన ఆరోపణలు చేశావు..స్కిల్ స్కాంలో దొరికి 53రోజులు జైలుకు వెళ్లావు. ఆదివారం పత్తికొండ సభలో కూడా మాపై,మా కుటుంబంపై అదే ఆరోపణలు చేశావు..ఈసారి ఎక్కడికి వెళతావో మరి..?వయసు పెరిగింది కానీ బుద్ధి మాత్రం పెరగలేదు అంటూ పత్తికొండలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చారు. సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 23వ వార్డు కల్లుబాయి ప్రాంతంలో ఎమ్మెల్యే సాయి ప్రారంభించారు. ఈ మేరకు ప్రతి గడపకు తిరుగుతూ వార్డు సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా అధికారులకు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వం కన్నా తక్కువ బడ్జెట్‌లో ఎక్కువ పథకాలతో రాష్ట్రంలో నవరత్నాల పేరుతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ ....

2లో

ఏపీలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం : వైఎస్ షర్మిల

- ప్రజలు ఎన్నుకున్న వైసీపీ ప్రభుత్వాన్ని బీజేపీకి తాకట్టు
- మోడీతో జగన్ లోపయికారి ఒప్పందం
- ప్రత్యేక హోదాను బీజేపీకి అప్పజెప్పిన చంద్రబాబు,జగన్
- ఆంధ్రప్రదేశ్ ప్రజల గౌరవాన్ని ఢిల్లీలో బీజేపీ పెద్దల కాళ్ల వద్దకు చేర్చిన జగన్,చంద్రబాబు
- పోలవరం,ప్రత్యేక హోదా,రాజధాని అన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం
- ప్రతి కాంగ్రెస్ కార్యకర్త యుద్ధ సైనికుడిలా పనిచేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తింపుతో వైసీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు ఈ రోజు ఆ ప్రభుత్వాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీజేపీ ప్రభుత్వానికి తాకట్టుపెట్టారని ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తుంది వైసీపీ ప్రభుత్వం కాదని బీజేపీ ప్రభుత్వమని ఘాటుగా విమర్శించారు. కేవలం జగన్‌మోహన్‌రెడ్డి వారి కేసుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మాభిమానాన్ని బీజేపీ ప్రభుత్వ పెద్దల దగ్గర తాకట్టుపెట్టారని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగడంలేదని కేవలం ప్రచారాలతోనే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారని పీసీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు.

కర్నూలుకలెక్టరేట్, జనవరి29,ప్రభాతవార్త: నూతనంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ షర్మిల రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడానికి పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం తేవడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ చివరిగా సోమవారం కర్నూలు, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని కర్నూలులో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సాయంత్రం స్థానిక నంద్యాల చెక్‌పోస్టు నుండి సి క్యాంప్,కలెక్టర్ ఆఫీస్,రాజ్‌విహార్,అశోక్‌నగర్‌ల మీదుగా రోడ్‌షో మరియు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక తనిష్క్ ఫంక్షన్‌హాల్ నందు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు,అభిమానులను ఉద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు, బీజేపీ ప్రభుత్వాల పై భారీగా విమర్శలు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తింపుతో వైసీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు ఈ రోజు ఆ ప్రభుత్వాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీజేపీ ప్రభుత్వానికి తాకట్టుపెట్టారని ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తుంది వైసీపీ ప్రభుత్వం కాదని బీజేపీ ప్రభుత్వమని ఘాటుగా విమర్శించారు.కేవలం జగన్‌మోహన్‌రెడ్డి వారి కేసుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మాభిమానాన్ని బీజేపీ ప్రభుత్వ పెద్దల దగ్గర తాకట్టుపెట్టారని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగడంలేదని కేవలం ప్రచారాలతోనే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెబుతున్నారని విమర్శించారు.

• వివరాలు 2లో

2014 నుండి 2019 వరకు చంద్రబాబు పాలనలో ప్రత్యేక హోదా తేవాలని ధర్నాలు నిర్వహించిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు 31 మంది ఎంపీలు ఉన్నా కూడా కేంద్రం మెడలు వంచి ప్రతే్యక హోదా....

సమాచార హక్కు చట్టానికి తుట్లూ పోడుస్తున్న.. ప్రభుత్వ ఉద్యోగులు..!

- : చెత్తకాగితాలపై వచ్చే పిచి వ్రాతాలను లెక్కచేయను అంటున్న ఓ అధికారి
- : అవినీతికి పాల్పడిన అధికారిపై సమాచారం అడిగితే ఇవ్వని వైనం
- : అధికారాని దుర్వినియోగం చేస్తున్న అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- : సామాజిక సమాచార కార్యకర్త ఆవేదన వ్యక్తం

ఆత్మకూరు జనవరి28, ప్రభాతవార్త: ఉన్నత చదువులు చదివి ఇళ్ళకే పరిమితమైన నిరుద్యోగులపై చిన్నచూపు చూస్తూ ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను లోగుట్టుగా భర్తీ చేసిన ఓ ప్రభుత్వ ఉన్నత అధికారిపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగారు సమాచార హక్కు చట్టానికి తూట్లు పోడుస్తూ ప్రభుత్వ ఉదో్యగులే అడ్మిస్ట్రేషన్‌ను గాడి తప్పిన పరిపాలనగా కొనసాగిస్తున్నారని పట్టణానికి చెందిన సమాచార హక్కు చట్టం సామాజిక కార్యకర్త పూల ఫరీద్ ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రే అడ్డదారిలో ఆత్మకూరు ప్రభుత్వ కార్యాలయంలో ఓ డివిజన్ స్థాయి అధికారి ఉదో్యగాలు ఎలా భర్తీ చేశారని సమాచార హక్కు చట్టం ద్వారా అడగం జరిగిందన్నారు. అధికారంతో యువతను చిన్న చూసిన 45 రోజులు సమాచారం పై కన్నెత్తి చూడడం లేదన్నారు. కంప్యూటర్ యుగంలో ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా అధికారిని దుర్వినియోగం చేస్తూ అధికార నిరుద్యోగులపై జులం విప్పడం ఎంత వరకు సబబు అన్నారు. ఒక వైపు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ మరో వైపు అదాయానికి మించిన అక్రమ ఆస్తులను కూడ బెట్టుకుంటూ బిన్నామిలను తన కార్యాలయంలో ఏక చక్రం తిప్పుతూ ప్రభుత్వ ఉదో్యగులే సమాచార హక్కు చట్టానికి తూట్లు పోడుస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో సమాచార హక్కు చట్టాని దుర్వినియోగం చేయడంలో ఆ ప్రభుత్వ ఉన్నత డివిజన్ అధికారిపై లోక యుక్తలో కేసులు వేసేందుకు సమాచార హక్కు

చట్టం సామాజిక వేత్తలందరు సిద్ధంగా ఉన్నారని వివరించారు.

చెత్తకాగితాలపై వచ్చే పిచ్చి వ్రాతాలను లెక్కచేయను.: అధికారంను దుర్వినియోగం చేస్తూ రాజకీయ నాయకుల అందదండలు ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు అడ్డదారిలో సంపాదించుకోని ప్రభుత్వ కార్యాలయంలోనే ఆసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతూ మహిళలకు ఉదో్యగాల పేరుతో టోకరా వేసి వారి జీవితాలను చలగాటం ఆడుతున్న కళ్లుమూసుకోని తిరుగుతున్న ఓ ప్రభుత్వ అధికారి చేస్తున్న చిల్లర పనులపై అదే కార్యాలయంలో గుసగుసలాడుతున్నారు. ప్రజలకు అధికారులకు వారదులుగా పనిచేస్తున్న పత్రికలను సహితం లెక్కచేయకుండా చెత్త కాగితాలపై వచ్చే పిచ్చివ్రాతాలను లెక్కచేయను అంటూ ఇష్టాను రాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారిపై పలువురు పిర్యాదులు అందించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల వాతవరణం నెలకొన్న నేపథ్యంలో ఒక వైపు అధికారుల బదిలీలు కొనసాగించేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఇలాంటి అవినీతి అక్రమాలు చేస్తూ బినామిల పేరులతో ఆదాయానికి మించిన అక్రమ ఆస్తుల అవినీతి అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

స్పందన ఆర్జీలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించండి : జిల్లా కలెక్టరు

కర్నూలు న్యూసిటి జనవరి 29, ప్రభాతవార్తః స్పందన ఆర్జీలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.జి.సృజన అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్యతో కలిసి ఆర్జీలను స్వీకరించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందన ఆర్జీలను ఎప్పటిక కప్పుడు నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆర్జీదారుడికి తప్పని సరిగా ఎండార్స్‌మెంట్ ఇచ్చి ఆర్జీదారుడికి అందేలా చూడాలని కలెక్టరు అదేశించారు. అదేవిధంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సంబంధించి పోలింగ్ పర్సనల్ మేనేజ ్మెంట్‌కు సంబంధించి కమాండ్ కంట్రోల్‌రూంలో ఉద్యోగుల వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల డిడిఓలు వారికి కేటాయించిన స్లాట్ సమయంలో కమాండ్ కంట్రోల్ రూంకు వచ్చి సంధిత శాఖ ఉద్యోగుల వివరాలు నమోదుచేయించాలని కలెక్టరు అదేశించారు. ఈమేరకు ఖజానా శాఖ డిడి, జిల్లా ఉపాధి కల్పన అధికారి చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఈకార్యక్రమంలో డిఆర్వో కే మధుసూధన్‌రావు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు అనురాధ, నాగప్రసన్న లక్ష్మీ

శ్రీమఠం హుండీ.. ఆదాయం రూ.3.83 కోట్లు

మంత్రాలయం,జనవరి 29,ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జనవరి నెలకు గాను రూ.3,83,70,000 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు సోమవారం విలేకరులకు తెలిపారు.33 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.కొంత నగదు,బంగారం,వెండి లెక్కించాల్సి ఉందన్నారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

వెండి రథోత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లు

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి29 ,ప్రభాతవార్త శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవార సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా్వమిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్ర దీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. దేవస్థానం అదికారులు, పండింతులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో సమగ్రాభివృద్ధి

- బేతంచెర్లలో తాగునీటి కొరతకు చెక్
- రూ.351కోట్లతో 0.60 టీఎంసీల వాటర్‌ప్లాంట్ ప్రారంభం
- అభివృద్ధి ఎక్కడాన్న ప్రతిపక్షాలకు ఇదే నిదర్శనం
- బిల్లసర్గం గుహలను ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన

బేతంచెర్ల, జనవరి29, ప్రభాతవార్త: నియోజకవర్గంలో అందరు మా పై పెట్టుకున్న నమ్మకం,సహకారంతో అన్ని రంగాల్లో సమగ్రంగా అతి తక్కువ కాలంలో చేసుకోగలిగామని ఇది అందరి విజయమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.సోమవారం కనుమకింది కొట్టాల వద్ద ఉన్న బిల్లసర్గం గుహలను పర్యాటకశాఖకు అప్పగించారు.నంద్యాల పార్లమెంట్ ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలతో కలిసి ఎంతో చరిత్ర కలిగిన గుహలను ఏళ్ల తరబడి పాలకులు పట్టించుకోకపోవడంతో అలానే ఉండిపోవాల్సి వచ్చాయని ప్రత్యేక శ్రద్ధ పెట్టి పర్యాటకశాఖ అధికారులు,గుత్తేదారు ఆహ్లాదకరంగా గుహలను తీర్చిదిద్దడం జరిగిందని ఆర్థిక మంత్రి అన్నారు.అనంతరం బుగ్గాని పల్లెతండా సమీపంలో ఏర్పాటుచేసిన శుద్ధజల కేంద్రాన్ని ఆయన వారితో కలిసి ప్రారంభించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఇరవై ఏళ్ల పాటు ప్రతిపక్షంలోనే ఉంటూ ప్రజల పక్షానే నిలిచానన్నారు.సర్పంచ్‌గా పనిచేసిన రోజుల్లో బేతంచెర్లలో 100 అడుగుల లోతులో బోరు నీళ్లు వచ్చేటివని అవి రాను రాను 600 అడుగుల లోతువేసిన నీళు ్ల అందేటివి కాదన్నారు.దీంతో నీటి కోసం కాలనీల ప్రజలు వస్తే సమాధానం చెప్పలేని పరిస్థితులు ఎదుర్కొనన్నారు. రాత్రింబవళ్లు పనిచేసి నీటి సప్లయ్ చేయడం జరిగిందని ఆనాటి పరిస్థితులు చాలా దారుణంగా ఉండేవన్నారు. ఇందులో భాగంగానే రాజస్థాన్‌లో అక్బర్ పరిపాలన చేసిన సమయంలో రాజధానిగా ఉన్న ఫతేపూర్‌సిక్రీ నగరంలో సలీమ్‌సెయింట్ దర్గాను సందర్శించడం జరిగిందని అప్పట్లో తన కుటుంబ సభ్యులందరూ కుటుంబాల కోసం కోరె ్కలు కోరితే తాను నీటి సమస్య లేకుండా కావాలని కోరిన మరుసటి రోజే బేతంచెర్లలో భారీ వర్షాలు పడినట్లు ఫోన్ వచ్చిందని గుర్తు చేశారు.దీంతో తమ కోసం కాకుండా పరుల కోసం పనిచేస్తే భగవంతుడు సైతం సహకరిస్తారని నమ్మనన్నారు.నాటి నుండి బేతంచెర్లలో శాశ్వత నీటి కొరత పరిష్కారం చేయాలన్నది నా లక్ష్యమన్నారు.అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో మీ అందరి సహకారంతో జలజీవన్ మిషన్ కింద రూ.351కోట్లతో వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టును ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలో 15.62ఎంఎల్‌డీ వాటర్ మాత్రమే అవసరముండగా దీనికి మూడింతలు జనాభా పెరిగిన 30 ఏళ్లపాటు ఎలాంటి నీటి కొరత లేకుండా ఇంటింటికి అత్యంత స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందించబోతున్నమన్నారు.

2లో

శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు పల్లకిసేవ

బనగానపల్లె,జనవరి29,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకిసేవ మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు ఉంచి నందిమండపం నందు వేంచేపుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు గ్రామ సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల నోట్లో మట్టి కొడుతున్న రామ్‌కో దుమ్ము

- చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన రైతులు

కొలిమిగుండ్ల,జనవరి29,ప్రభాతవార్త: రామ్‌కో సిమెంట్ పరిశ్రమ రైతుల నోట్లో మట్టి కొడుతోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని కల్వటాల గ్రామ పరిధిలో రామ్‌కో సిమెంట్ పరిశ్రమ వారు మైనింగ్ మెటీరియల్ పరిశ్రమకు తీసుకుపోవడానికి మట్టి రోడ్డును ఉపయోగిస్తున్నారు.దీంతో పక్కనే ఉన్న పంట పొలాలు దుమ్ము కొట్టుకుని పంటలు నాశనమవుతుండడంతో రైతులు తీవ్ర ఆవేదనలో మునిగిపోతున్నారు.కల్వటాల గ్రామానికి చెందిన రైతులు రామకృష్ణ,కొలిమిగుండ్ల ఎంపిటిసి వెంకటరమణ,పెద్దయ్య తదితరులు సోమవారం రామ్‌కో సిమెంట్ పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలంటూ..

2లో

సప్తశివాలయాల దర్శనానికి అడ్డంకులు

: ఆత్మకూరు, నంద్యాల రహదారిపై శివస్వాముల ఆందోళన

ఆత్మకూరు జనవరి29,ప్రభాతవార్త: ఆధ్యాత్మిక జీవితంతో చేసిన పాపాలను తొలగించుకునేం దుకు 40 రోజులు శివమాల దారణ ధరించి భక్తి పర్వశంలో నిత్యం పూజలు చేస్తూ దేవుని చూసేందుకు తరళి వెళ్తున్న శివస్వామి భక్తులకు అటవీశాక అధికారులు అడ్డంకులు అడ్డు వచ్చాయి. నల్లమలలో వెలసిన సప్తశివాలయాల దర్శనానికి తప్పని సరిగ్గా అటవీశాఖ అధికారులకు రూ.200లు చెల్లిస్తేనే అనుమతి ఇస్తామని తేల్చి చెప్ ్పన అధికారులు శివభక్తులతో ఉచిత దర్శనం చేసుకునేందుకు అడ్డంకులు పెట్టడంతో సోమవారం రుద్రకోటేశ్వర స్వామి దర్శనానికి అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో ఆత్మకూరు – నంద్యాల జిల్లా జాతీయ రహదారిపై శివస్వాములు దాదాపు గంట సేపు ఆందోళన చేశారు.

ఇరువైపుల వాహనాలు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివస్వాములు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నల్లమల అటవీ ప్రాంతాలలో వెలసిన సప్త శివాలయాల దర్శన బాగ్యం కలి ్పంచకుండానే శివభక్తుల నుంచి దోపిడి చేసే విదంగా అటవీ అధికారుల తీరు బాగలేదని అగ్రహం వ్యక్తం చేశారు.

53రోజులు జైల్లో ఉన్నావు.. అయినా బుద్ధి రాలేదు..!

(మొదటి పేజీ తరువాయి) : రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేస్తుండడంతో చంద్రబాబు ఓర్వలేక సిఎం జగన్‌పై,నియోజకవర్గ వైకాపా నాయకులపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. అందులో భాగంగా (రా కదలి రా) పత్తికొండ సభలో ఆదోని సాయిప్రసాద్‌రెడ్డి ఇసుక మాఫియా,నా తనయుడు దందాలు,సెటిల్‌మెంట్లు,నా భార్య సబ్‌రిజిస్టర్ ఆఫీసులో మామూలు వసూలు చేస్తున్నారని అనవసరమైన వ్యాఖ్యలు మాట్లాడావన్నారు. నువ్వేమైనా చూశావా మా దందాలు,ఆరోజు నీ కొడుకు లోకేష్ కూడా ఇదే ఆరోపణలే చేశాడని మీ తెలుగుదేశం పార్టీలో ఆదోనిలో సీట్ల కోసం కుస్తీలు పడే మీ తెదేపా నాయకులు మీ మెప్పు కొరకు చీటీలు రాసి నీ చేతిలోకి ఇస్తే అవి నిజమా..అబద్దాలా..అని తెలుసుకోకుండా..?వచ్చి వాగేసి వెళ్లిపోవడం కాదని నిజంగా నీతో ఆధారాలు ఉంటే మా ఆదోని నియోజకవర్గానికి వచ్చి నిరూపించాలన్నారు. ఇది కాదు నిజం ఇప్పుడు నేను చెప్పేది నిజం చూడు అంటూ అధికారం ఉన్నప్పుడు స్కిల్ స్కాం చేశావు ఇప్పుడు ఆ కేసులో 53రోజులు జైలులో ఉండి వచ్చావు నీ కుమారుడు లోకేష్ పరాయి దేశాలకు వెళ్లి అక్కడ ఉన్న మహిళలతో అసభ్యకరంగా డాన్సులు చేశాడని,ఇక నువ్వు నా భార్యని అన్నావు సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో మామూలు తీసుకుంటుందని మరి 14సం॥లు ముఖ్యమంత్రిగా ఉన్న నువ్వు నీ సతీమణితో ఎన్నెన్ని దందాలు చేయించావంటూ మండిపడ్డారు. గెలిస్తే ప్రజలకు ఏమి చేయగలవు అది చెప్పు అంతేకానీ..వచ్చి అందరిపై బురదలు చల్లిపోవాలనుకుంటే ప్రజలు పిచ్చివారు కాదు అన్నీ గమనిస్తున్నారన్నారు. పోయినసారి 23అయినా వచ్చాయి ఇలాగే మాట్లాడితే ఈ ఎన్నికల్లో చేతివేళ్లన్ని అయినా వస్తాయో..లేదో..చూసుకోమంటూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత,కమీషనర్ రఘునాథ్‌రెడ్డి,టుటౌన్ సిఐ గోపి,వార్డు కౌన్సిలర్ రామలక్ష్మమ్మ,వార్డు ఇంచార్జ్ మాధవరెడ్డి,వైకాపా నాయకులు వీరభద్రారెడ్డి,రవిరెడ్డి,వన్నెల నాగేంద్ర,పట్టణ అధ్యక్షులు దేవా, వైకాపా నాయకులు,కార్యకర్తలు,సచివాలయ ఉద్యోగులు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుల నోట్లో మట్టి కొడుతున్న రామ్‌కో దుమ్ము

(మొదటి పేజీ తరువాయి) : తహసీల్దార్ కార్యాలయంలోను,స్థానిక పోలీస్‌స్టేషన్‌లోను ఫిరా ్యదు చేశారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగుచేసిన చీనీ పంట రామ్‌కో పరిశ్రమ వాహనాల రాకపోకల కారణంగా మట్టి కొట్టుకుపోయి దిగుబడి లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.రామ్‌కో సిమెంట్ కాలుష్యం కారణంగా రైతుల పంటలు నాశనమవుతున్నా పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్ యంగా వ ్యవహరిస్తుందని రైతులు విమర్శిస్తున్నారు.అనేకసార్లు రామ్‌కో ప్రతినిధులకు పంటలు నాశనమవుతున్నాయని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు.అధికారులు రామ్‌కో సిమెంట్ పై చర్యలు తీసకుని రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చూడాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

అందరి సహకారంతో సమగ్రాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి) : అలాగే రహదారులు,శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి,కంబగిరిస్వామి ఆలయ అభివృద్ధి,శోత్రం గుండాల శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు.అలాగే అనేక విద్యా సంస్థలను నిర్మించుకోవడం జరిగిందన్నారు.ఎన్నో ఏళ్లుగా మూలనపడ్డా పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు.ఇదిలా ఉండగా రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు తాను ఇచ్చిన హామీలన్ని తుంగలో తొక్కి నేడు బాబు ష్యూరిటీ భవిష ్యత్తుకు గ్యారెంటీ,మహాలక్ష్మి లాంటి పథకాలను ప్రజల ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుచేయని బాబును నమ్మవద్దని హితవు పలికారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చెప్పిన హామీలన్ని నెరవేర్చిందన్నారు.స్థానికంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నంటూ మీ ముందుకు వస్తున్న టీడీపీ నాయకుడు అభివృద్ధి ఎక్కడ అని అంటున్నారని అన్నారు.అభివృద్ధి ఎక్కడో ఈ వాటర్‌గ్రిడ్ ప్రాజెక్ట్‌ను చూస్తే తెలుస్తుందని రహదారులు,విద్యా సంస్థలను చూస్తే తెలుస్తుందని కళ్లేదుట ఉన్న అబద్దాలు చెప్పడం పరిపాటిగా మారిందని ఇలాంటి వారికి అబద్దం చెబితే ప్రభుత్వం పన్ను వేస్తామని నిబంధన వస్తే ఇలాంటి అబద్దాలు ఆడరని ఆయన అన్నారు.వీరి కల్లబొల్లి మాటలకు మరోసారి మోసపోవద్దని హెచ్చరించారు.అందరి సహకారంతోనే అన్ని రకాల అభివృద్ధి సాధ్యమైందన్నారు.ఆయా కార్యక్రమాల్లో మెగా కంపెనీ ప్రెసిడెంట్ గోవర్ధన్‌రెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,సర్పంచ్ ఆదిలక్ష్మిబాయి,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ సి.సురేంద్రనాథ్‌రెడ్డి(బాబుల్‌రెడ్డి),పర్యాటకశాఖ డీఈ,ఈఈ ఈశ్వరయ్య,పలువురు నాయకులు,కార్యకర్తలు,పొదుపు మహిళలు,అధికారులు పాల్గొన్నారు.

ఏపీలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం : వైఎస్ షర్మిల

(మొదటి పేజీ తరువాయి) : సాధించలేకపోయారని,ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు,జగన్‌మోహన్‌రెడ్డి ఒకటే విధానాన్ని పాటించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని ద్రోహం చేశారని అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఎక్కడ అని ప్రశ్నలు సంధించారు.కర్నూలు న్యాయ రాజధానిని చేస్తానని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని చంద్రబాబు,జగన్ ఇద్దరు కూడా ప్రధాన మంత్రి మోడీ దగ్గర ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారని అలాగే కర్నూలు జిల్లాలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన నీటి ప్రాజెక్టుల మినహా ఇప్పటి వరకు ఒక్క ప్రాజెక్టు కూడా చంద్రబాబు గాని,జగన్‌మోహన్‌రెడ్డి గాని తేలేదని రాష్ట్రంలో కల్తీ మద్యంతో అత ్యధిక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇది కేవలం ప్రభుత్వ వైఫల్యమని కార్యకర్తలకు వివరించారు.ఈ సందర్భంగా వైఎస్ షర్మిల కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యమని పోలవరం,ప్రత్యేక హోదా,ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటు అన్ని కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని కాబట్టి రానున్న ఈ 70 రోజులు ప్రతి కార్యకర్త కూడా ఒక యుద్ధ సైనికుడిగా పనిచేయాలని భవిష్యత్తు మొత్తం కాంగ్రెస్ పార్టీదేనని కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడుతాయని దీని కోసం ప్రతిఒక్క కార్యకర్త శయశక్తుల కృషి చేయాలని వైఎస్ షర్మిల కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవీపీ రామచంద్రరావు,గిడుగు రుద్రరాజు,మస్తాన్ వలి,కర్నూలు డీసీసీ అధ్యక్షులు బాబురావు,నంద్యాల డీసీసీ అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్,పలువురు ముఖ్య కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన కో-ఆర్డినేటర్

ఆదోనిలీగల్, జనవరి29, ప్రభాతవార్త; ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో మాలపల్లిలో జరుగుతున్న ఏడు రోజుల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని రాయలసీమ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.అరుణగంధం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అద్భుత రీతిలో క్యాంపులో పాల్గొంటూ మాలపల్లి గ్రామంలో అనేకమైన విషయాలు, ఆడపిల్ల చదువు, ఆరోగ్య పరిరక్షణ, నిరక్షరాస్యత నిర్మూలన, బహిరంగంగా మలవిసర్జన, వేపచెట్లు ఉపయోగాలు వంటి అనేక విషయాలపై అవగాహన కల్పించారు. క్యాంపు జరుగుతున్న తీరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడు రోజుల ప్రత్యేక శిబిర్నాన స్థానిక మాలపల్లి జీవ వ్యవసాయ కేంద్రంలో డా.డేనియల్ ప్రేమ్‌కుమార్ వారి సహకారంతో సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయ పట్ల అవగాహన కృపస్తూ వలంటీర్లకు తర్ఫీదునిచ్చారు. రసాయన ఎరువుల వాడకం ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయినకి ఎరువులు ఎలా తయారు చేయాలో వలంటీర్లకు ప్రయోగాత్మకరీతిలో స్వామి, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ తర్ఫీదు ఇచ్చారు. గ్రామాల్లో సచివాలయ సేవలు ఏవిధమైన పనులు చేస్తున్నాయి అనే విషయాన్ని స్వామినాథ్, పంచాయతీ కార్యదర్శి వివరించారు. ఈ శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లీఫ్ పర్యవేక్షించారు.

నేడు వెల్దుర్తికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి రాక

వెల్దుర్తి,జనవరి29,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఈనెల30న మంగళవారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వస్తున్నారని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక వైకాపా కారా ్యలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయం నూతన భవనం,సచివాలయం-2,విలేజ్ హెల్త్ క్లీనిక్-3లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామన్నారు.మండలంలోని వైకాపా నాయకులు,కార్యకర్తలు, సచివాలయం, గృహాసారథులు,ప్రజాప్రతినిధులు కన్వీనర్‌లు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులు వెంకటనాయుడు, జియస్. ఆరిఫ్,దేవరాజ్,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం బిసి గురుకులం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి29,ప్రభాతవార్త : మహాత్మా జోతిరావుపూలే ఏపి బిసి వేల్ఫర్ శ్రీశైలం రెసిడేన్సియల్ స్కూల్ బ్వాయ్స్1993-94 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సోమవారంనాడు జరిగింది.కాగా చిన్న నాటి స్నేహితులతో కలుసుకోని అప్పటి జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు.ఒకరిని ఒకరు ఆత్మీయ పలకరింపులు చేసుకుంటూ తాము ఇక్కడ విద్యాబుద్ధులను నేర్చుకోని ఉన్నతా శిఖరాలకు ఎదిగామని ముచ్చటించుకున్నారు. తాము విద్యానభ్యసించిన స్కూలు జీవితం ఎన్నో పాఠలను నేర్పిందని తీపి గుర్తులు మరవరానివని మురిసిపోయారు.ఈక్రమంలోనే పూర్వపు విద్యార్థులందరు కలిసి నూతనంగా ఒక స్టేజిని నిర్మించారు.అదే విధంగా స్కూలుకు 6 నూతన కంప్యూటర్లను అందజేసారు.అదే విధంగా తనతో కలిసి విద్యానభ్యసించిన మిత్రుడు శ్రీరాములు చనిపోతే వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయాల ఆర్థికసహాయంను అందజేసారు.నూతన స్టేజి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శ్రీశైలం బిసి గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ బి.జవహర్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.పూర్వపు విద్యార్థులై ఉర్యోగాల్లో స్థిరపడిన సి.ఐ రామకృష్ణ,,డక్టర్ పాండురంగయ్య,అమూల్య హస్పిటల్ కర్నూల్ ప్రసాద్ మిత్ర బృందమంత కలిసి పథకం ప్రకారం ఉమ్మడిగా విజయవంతం చేయడం జరిగింది.తమతో కలిసి వచ్చిన మిత్ర బృందంకు సిఐ రామ కృష్ణ ప్రత్యేక దన్యవాధములు తెలిపారు.తమకు విద్యాబుద్ధులను నేర్పిన తమ స్కూలు ఎన్నటికి మరిచిపోలేమని ప్రస్తుత విద్యార్థులు కూడా తమను ఆధర్శంగా తీసుకోని విద్యాలో మంచి ఎదగాలని వారు కోరారు.

నిత్యన్నదానం,గోసంరక్షణ నిధికి దాతలు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి29,ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు మరియు గోసంరక్షణ నిధికి దాతలు విరాళాలు అందజేసారు.వారిలో అన్నప్రసాద వితరణ పథకానికి పశ్చిమగోదావరి జిల్లా బీమవరం వాస్తవ్యులు ఎ.రామకృష్ణ దంపతులు రూ.1,00,116/-లు విరాళమును,మరియు తెలంగాణా రాష్ట్రం ఖమ్మ వాస్తవ్యులు పర్వతనేని వి.వి.ఎస్.ఎస్.శివరామకృష్ణ దంపతులు రూ.1,00,116/-ల విరాళమును మరియు రంగారెడ్డి వాస్తవ్యులు మారేడుపల్లి నందీశ్వరరెడ్డి అనుదాత రూ.1,11,116/-ల విరాళమును,అదే విధంగా గోసంరక్షణ నిధికి సికింద్రబాద్ రాణి కన్‌స్ట్రక్షన్ ప్రవేట్ లిమిటేడ్ వారు గల్లా గుండయ్య కుటుంబ సభ్యులు రూ.5,00,000/-ల విరాళమును,అదే విధంగా చెన్నై వాస్తవ్యులు ఎల్.రమేష్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును విడివిడిగా దాతలు పర్యవేక్షకులు బి.శ్రీనివాసులకు,నాగరాజుకు,ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళాలు అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

పత్తికొండ,జనవరి 29,ప్రభాతవార్త : పత్తికొండ నియోజకవర్గంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కిసాన్ మోర్చ నియోజకవర్గ ఇంచార్జ్ సిసి రంగన్న పేర్కొన్నారు. సోమవారం స్థానిక బిజెపి కార్యాలయంలో నూతనంగా కిసాన్ మోర్చ ఇంచార్జ్‌గా ఎన్నికైన సిసి రంగన్నకు ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ ్యక్షుడు శంకరయ్య,పార్టీ లీగల్ అడ్వకేట్ భాస్కర్‌లు మాట్లాడుతూ సిసి రంగన్న పార్టీ కోసం నిరంతరం ఎంతో కష్టపడి పనిచేశారని రైతాంగ సమస్యల పట్ల ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. బిజెపి పార్టీ ఆయన సేవలను గుర్తించి నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించడం ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి సురేంద్ర,గోరంట్ల,తుగ్గలి మండల అధ్యక్షులు లక్ష్మీస్వామి,బిజెపి నాయకులు బ్రహ్మయ్య,చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ ఆర్డీఓ తహశీల్దార్‌కు దాసోహమా..!

పత్తికొండ,జనవరి 29,ప్రభాతవార్త : పత్తికొండ ఆర్డీఓ తహశీల్దార్‌కు దాసోహమయ్యాడని చిన్నహుల్తి సర్పంచ్ కేశవరెడ్డి ఆరోపించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్డీఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఔట్‌లలో చిన్నహుల్తి రెవెన్యూ పరిధిలో ఉన్న 130/2సర్వేనంబర్‌లో జగనన్న లేఔట్‌లో గ్రామసర్పంచ్,జనరల్ ఫండ్స్ నిధులతో సిసిరోడ్లు,విద్యుత్, తాగునీటి వసతి కల్పిస్తున్నామని అయితే జగనన్న కాలనీలో అర్హత లేని వారు అక్రమంగా ఇల్లు కడుతున్నా సంబంధిత పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. జగనన్న కాలనీలో ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ నిర్మాణాలు చేపట్టవచ్చని అక్రమార్కులకు తహశీల్దార్ అందిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. తహశీల్దార్ ప్రోత్సాహంతో విఆర్‌ఓలు,విఆర్‌ఏలు చెలరేగిపోతున్నారన్నారు. ఇతర గ్రామాల్లో గ్రామసేవకులుగా పనిచేసే వారు కూడా పట్టణంలో ఎక్కడ ఖాళీ ఉంటే నిర్మాణాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో ఆక్రమణలు అధికమయ్యాయని తహశీల్దార్,విఆర్‌ఓలపై ఆర్డీఓకు తెలిపినా ఆర్డీఓ చులకన భావంతో ఎంక్వైరీ చేస్తాం..చూస్తాం..అంటున్నారు తప్ప ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. ఆర్డీఓ తహశీల్దార్ చేతుల్లో కీలుబొమ్మగా మారిపోయారన్నారు. అధికార పార్టీ సర్పంచ్ సమస్యను విన్నవించినా పట్టించుకోకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఇట్టే అర్థమవుతుందన్నారు. ఇలాంటి ఆర్డీఓకు ఉత్తమ అవార్డు రావడం భాదాకరమన్నారు. డివిజన్ హెడ్‌క్వార్టర్‌లో ఇలా జరిగితే మండలాలు,గ్రామాల్లోని జగనన్న కాలనీల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని జగనన్న కాలనీలో లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు.

ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు భారత రాజ్యంగం హక్కులపై అవగాహన

ఆత్మకూరు జనవరి29,ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు భారత రాజ్యాంగ హక్కుల చట్టాలపై అవగాహన కల్పించడంలో ముందుండాలని ఆంధ్రప్రదేశ్ ఆడిషినల్ డైరెక్టర్ జనరల్ పోలీసు క్రైమ్ ఇన్విస్టుకేషన్ ఐపిఎస్ అధికారి సంజయ్ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని బైర్లూటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో కర్నూలు సిఐడి పోలీసు అధికారుల ఆధ్వర ్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర ్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంజయ్ ఐపిఎస్ మాట్లాడుతూ భారత రాజ్యంగంలో ప్రత్యేక హక్కులను కల్పిస్తూ సమాజంలో రక్షణ కొరకు తయారు చేసిన చట్టాలను విద్యార్థులకు కల ్పించే విదంగా ముందుండాలని వివరించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలలో 1989 చట్టం గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వేల్ఫేర్ పాఠశాలలో చదివే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడంలో ముందుండాలని వివరించారు. విద్యార్థులకు గిరిజన హక్కుల చట్టాలకు సంబందించిన పుస్తకాలు పంపిణి చేయడం జరిగిందన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదవే విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల ్పించే విదంగా ముందుండాలని వివరించారు. ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ నాగభూషణ్, ఏపిట్రైబల్ ప్రిన్సిపల్ రేఖమణి, హెచ్ఎం ఏసుయాదవ్, సర్పంచ్ గురువమ్మ, సిఐడి ఇన్‌స్పేక్టర్ నాగేష్‌బాబు, సబ్ ఇన్‌స్పేక్టర్ సాహెబ్, పంచాయతీ కార్యదర్శి ప్రబాకర్, గూడెం ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్‌సిఎం చర్చి ప్రారంభం

కౌతాళం,జనవరి 29,ప్రభాతవార్త:మండల పరిధి లోని బదినేహాల్ గ్రామంలో నూతన ఆర్‌సిఎం (రోమన్ క్యాథలిక్ మిషన్) అడ్మినిస్ట్రేటర్ కె.ఆంథో నప్ప చౌరప్ప సోమవారం ప్రారంభించారు.ఉద యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి రిబ్బన్ కత్తిరించి ఈ చర్చిని ప్రతిష్టాపన చేశారు.వీరికి గ్రామానికి చెందిన క్రైస్తవ సోదరులు,యౌవనస్తులు ఘనంగా స్వాగతం పలికారు.యేసుక్రీస్తు ప్రభువు దయతో అందరూ సంతోషంగా జీవించాలని వారుతమ సందేశంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాకేష్‌రెడ్డి అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన వైకుంఠం మల్లికార్జునచౌదరి

ఆలూరు,జనవరి 29,ప్రభాతవార్త : టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రా కదలిరా పర్యటనలో భాగంగా పత్తికొండకు విచ్చేసిన సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసిన ఆలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోండి

నంద్యాల టెక్కె, జనవరి 29, ప్రభాతవార్త: నంద్యాల పట్టణంలో రోజురోజుకు దోమల బెడద అధికమైందని మున్సిపల్ అధికారులు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ.రఫీ డిమాండ్‌చేశారు. గత కొన్ని రోజులుగా పట్టణంలో దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నా ప్రజాప్రతినిధులు, పురపాలక అధికారులు నిర్లక్ష్యగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కుందూనది, కేసీ కెనాల్‌ల్లో చెత్తాచెదారం చేరి మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు అధికమయ్యాయని రాత్రివేళల్లో దోమలు కుట్టడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వార్డుల్లో కాల్వలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్, హైపో ద్రావణాన్ని పిచికారి చేయాలని అలాగే రాత్రి వేళల్లో ఫాగింగ్ చేయాలన్నారు. కుందూనది, కేసీ కెనాల్ కాల్వల్లో చెత్త నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుని ప్రజలు రోగాల బారిన పడకుండా దోమల బారి నుండి కాపాడాలని రఫీ కోరారు.

ఎల్లార్తి అర్జున్‌ను కలిసిన వాల్మీకి నాయకులు

హొళగుంద,జనవరి 29,ప్రభాతవార్త : ఆలూరులో చేపట్టిన వాల్మీకి బోయల ఆత్మ గౌరవ రిలే నిరాహార దీక్ష 11వ రోజు ముగింపు సందర్భంగా కొన్ని కారణాల వల్ల మద్దతు తెలపకపోవడంతో సోమవారం హొళగుంద వాల్మీకి సీనియర్ నాయకులు కాకి పక్కీరప్ప,బాగోడి రాముడు,సమ్మతగేరి నాగరాజు,బళదూర్ ముదుకప్ప,జంజేల్లి నాగేంద్ర,చిన్న హ్యాట తిమ్మప్ప,యడవలి మానయ్య,రఘుపతి వెంకటేష్,కొండ మారెన్న, కరడి అడివప్ప,నాగేంద్ర,జొండే సిద్దలింగ,గోవిందులు ఎల్లార్తి అర్జున్‌ను కలిసి పూలమాల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులు నాకు ఎల్లప్పుడు ఉండాలని నేను ఎస్‌టి సాధనకై మరింత పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు.

నందికొట్కూరులో ఫిబ్రవరి 2న వైసీపీ కీలక సమావేశం

నందికొట్కూరుటౌన్, జనవరి 29, ప్రభాతవార్త : నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఫిబ్రవరి 2వ తేదీన ఆ పార్టీ యువ నాయకుడు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సమక్షంలో కీలక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ఊపందుకుంది. అదే కోవలో వైసీపీ అధిష్ఠానం నందికొట్కూరు వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ ధారను నిర్ణయించింది. అయితే ఇప్పటి వరకు అతని పరిచయ కార్యక్రమం నందికొట్కూరు వైసీపీ పార్టీ చేపట్టలేదు. పార్టీ ప్రకటన అనంతరం సుధీర్ ధార కూడా నియోజకవర్గ కేంద్రమైన నందికొట్కూరుకు రాలేదు. కాగా ఫిబ్రవరి 2వ తేదీన జరుగబోయే కీలక సమావేశంలో సుధీర్ ధార పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నారు. నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి గిత్త జయసూర్యను జయహో బీసి కార్యక్రమంలో ప్రకటించడంతో అతను పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అయితే వైసీపీ అభ్యర్థి ప్రకటన ముందుగానే జరిగినా డాక్టర్ సుదీర్ ధార ప్రజల ముందుకు రావడం కాస్త ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో సుధీర్ ధార పరిచయ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించి క్షేత్రస్థాయిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించే ఏర్పాట్లలో వైసీపీ నాయకులు నిమగ్నమయ్యారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి నందికొట్కూరులో మకాం వేసి రాజకీయ సమీకరణలపై ప్రత్యేక దృష్టి సారించాడు.

కర్ణాటక అక్రమ మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవు

ఆలూరు,జనవరి 29,ప్రభాతవార్త : ఎవరైనా కర్ణాటక అక్రమ మద్యంను సరఫరా చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఓబులేష్ హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామశివారులోని గడ్డివాములో దాచిన 11బాక్సుల కర్ణాటక మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పంటనష్ట పరిహారం చెల్లించాలి

దేవనకొండ,జనవరి 29,ప్రభాతవార్త : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల నాయకులు యూసుఫ్‌భాష అధ్యక్షతన ఈ కార్యక్ర

సెల్ టవర్ నిర్మిస్తే ఆమరణ నిరాహారదీక్ష చేపడుతా : కౌన్సిలర్ జాకీర్ హుసేన్

నందికొట్కూరుటౌన్, జనవరి 29, ప్రభాతవార్త : ప్రజల ప్రాణాలకు ముప్పు కల్పించేలా సెల్ టవర్ నిర్మాణం చేపడితే ఆమరణ నిరాహారదీక్ష చేపడుతానని 2వ వార్డు కౌన్సిలర్ జాకీర్ హుసేన్ అన్నారు. పట్టణంలోని రెండవ వార్డులో సోమవారం ఒక ప్రైవేట్ కంపెనీకి చెందిన సెల్ టవర్ నిర్మాణ ఏర్పాట్లు జరుగుతున్న విషయం తెలుసుకున్న జాకీర్హుసేన్, కాలనీవాసులతో కలిసి నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జాకీర్ హుసేన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సెల్ టవర్ నిర్మించబోతున్నారని తెలిసి గత డిసెంబర్ నెలలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమస్యను ప్రస్తావించి, అక్కడ సెల్ టవర్ నిర్మించకూడదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈమేరకు కమిషనర్ కూడా సెల్ టవర్ నిర్మాణం చేపట్టకూడదని సంబంధిత కంపెనీ ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. అయినప్పటికీ కంపెనీ ప్రతినిధులు మళ్లీ నిర్మాణ పనులను చేపట్టడం భావ్యం కాదన్నారు. ఈ నిర్మాణం సమీపంలోనే ముస్లిం బాలికల మదరసా ఉందని, ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ నిర్మాణం చేపట్టరాదని కోరుతూ కాలనీవాసుల సమక్షంలో జాకీర్ హుసేన్ వినతిపత్రాన్ని కమిషనర్ కిశోర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

మైపర్ టు నైపర్ పైన సెమినార్

కర్నూలు విద్య, జనవరి 29, ప్రభాతవార్త: నగరంలోని ఏక్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు సోమవారం మైపర్ టు నైపర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అకాడకమిక్ డైరెక్టరు డా.సెట్టెల్లా సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని బిఫార్మసీ విద్యార్థులు ఏవిధంగా జిపిఎటి ర్యాంకులు సాధించి మైపర్ నందు అడ్మిషన్ కొరకు ఏ విధంగా ప్రిపరేషన్ చేసుకోవాలి అదేవిధంగా నైపర్ నందు సీటు సాధించడం ఎలా అనే దానిమీద ఉపన్యాసించడం జరిగింది. ఈకార్యక్రమంలో నైపర్ మొహాలి నందు సీటు సంపాదించి టి పద్మావతీ మొదటి మైపర్ విద్యార్థిని ముఖ్య అతిథిగా పాల్గొని జిపిఎటిఏ యొక్క ప్రాధాన్యతను తను ఏవిధంగా ప్రిపేర్ అయి ఏవిధంగా ఆల్ ఇండియా ర్యాంకు ఇంటిగ్రేటెడ్ పిహెచ్‌డి నందు సీటు సంపాదించినది, తనకు కళాశాల ఏవిధంగా సహకరించింది తెలిపారు. మైపర్ నందు ఉన్నత విద్యను అభ్యసించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డా.రాజ్‌కుమార్, కో-ఆర్డినేటర్ ఆర్ రఘువీర్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

నిజాలు ప్రజలకు తెలపాలి ; బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

మిడుతూరు, జనవరి29, ప్రభాత వార్త; ప్రజలకు నిజాలు తెపాల్సిన బాధ్యతలో పత్రికల పాత్ర ఎంతో అవసరమని ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. నందికొట్కూరులోని మార్కెట్‌యార్డులో సోమవారం వార్తా జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను బైరెడ్డి సిద్ధార్థరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమయ్యిందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలకు అవసరమయ్యే ముఖ్య సమాచారాన్ని అందించే బాధ్యత పత్రికలదేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వా చిన్నమల్లారెడ్డి, మల్లుశివ నాగిరెడ్డి, పుల్యాల నాగిరెడ్డి, సుంకేసుల రాముడు, కాటం వెంకటేశ్వర్లు, జబ్బార్, మలక సీమపుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 31న క్రైస్తవుల మహాధర్నాను జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటి, జనవరి 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 31వ తేది బుధవారం ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ హక్కుల సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమానికి క్రైస్తవులందరు తరలిరావాలని సమితి కన్వీనర్ కె హవిలాన్ బాబు, కో కన్వీనర్ ఎస్ జయకాంత్, కెజె విజయ్ కుమార్‌లు పేర్కొన్నారు. సోమవారం హోటల్ మౌర్యాఇన్ వద్ద మహాధర్నా కరపత్రాలను విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడారు. చట్టసభల్లో మైనార్టీ క్రైస్తవులకు ప్రాధాన్యత కల్పించాలని, క్రైస్తవుల అస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, రిజర్వేషన్ల శాతం పెంచాలని, ప్రత్యేక మైనార్టీ క్రైస్తవ కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు పలు డిమాండ్లతో ఈధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం కర్నూలు రాజ్‌విహార్ సెంటర్‌లోని అంబేద్కర్ భవన్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకొని అక్కడ మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని క్రైస్తవులందరు హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో సమితి నాయకులు పులిజేకబ్, ఎవైఎన్ బాబు, గ్లోరీ ప్రకాష్, సుందరరాజు, డేవిడ్, సుందర్ పాల్గొన్నారు.

స్కూటర్ అదుపుతప్పి..ఎంపిటిసికి గాయాలు

:-చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలింపు

మాధవరం(మంత్రాలయం), జనవరి 29, ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఎంపిటిసి తీవ్ర గాయాలపాలయ్యాడు. మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపిన వివరాల మేరకు కోసిగి మండలం వందగల్లు గ్రామానికి చెందిన అధికార పార్టీ ఎంపిటిసి బోయ మల్లికార్జున తమసొంత పనుల నిమిత్తం కర్ణాటకలోని గిల్లేస్గూరు క్యాంపుకు తన స్కూటర్‌పై బయలుదేరాడు. అయితే రచ్చుమర్రి గ్రామ సమీపంలో వెళుతుండగా స్కూటర్ ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో ఎంపిటిసి తీవ్ర గాయాలపాలయ్యాడు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు ప్రమాదం జరిగిన సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గాయాలపాలైన ఎంపిటిసిని 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫిబ్రవరి 1న సర్వసభ్య సమావేశం

మద్దికెర, జనవరి 29, ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఫిబ్రవరి 1వ తేదీన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నరసింహమూర్తి సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల మండల స్థాయి అధికారులు వారి యొక్క ప్రగతి నివేదికలు రెండు పత్రాలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. వివిధ శాఖలలో జరుగు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష,అధ్యక్షులు వారి అనుమతితో ఇతర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

చంద్రబాబు గెలుపును ఎవ్వరూ ఆపలేరు..!

:- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్

ఆలూరు, జనవరి 29, ప్రభాతవార్త : తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గెలుపును ఎవ్వరు ఆపలేరని తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతి దంపతులు అన్నారు. సోమవారం ఆలూరు పట్టణంలోని వారి నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో జరిగిన రా కదలిరా కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గంలోని తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వైకుంఠం అభిమానులు,జనసేన కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,వైకుంఠం యువత తదిరులున్నారు.

ప్రాంతీయ పార్టిల్లో కుమ్ములాట..!

నంద్యాలలో బిజేపి వైపు జనం చూపు దూసుకుపోతున్న అబిరుచి మధు

నంద్యాల, జనవరి 29,ప్రభాతవార్తప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ పార్టిలో టికెట్ల కోసం నాయకులు నిత్యం కుమ్ములాడుకుంటున్నారు. ఒకరిపై మరోకు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. అలాగే టికెట్టు కోసం ఒక పార్టిలో అయితే కోట్లు డిపాజిట్టు చేయాలంటు ఏకంగా శాసన సభ్యునిగా 5సంవత్సరాలు పని చేసిన వ్యక్తులను నీ పనితీరు బాగాలేదు. నీకు మార్కులు లేవు ఐప్యాక్ టీం చేసిన సర్వే లో మార్కులు పడలేదని పిలుపులు వస్తుందంటే చాలు అక 7డ ప్రనమిల్లి తిరుపతి వెంకన్నకు చెల్లించిన ముక్కబడిలాగా చెల్లించుకుని వస్తున్నారే అరోపనులు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే మరొక పార్టి ఏకంగా ఈసారి నీ దగ్గర డబ్బులు లేవు నీవు గెలువ లేవు.కాబట్టి ఇంత వరకు నీవు చేసిన పని తీరు బాగానే ఉంది కాని కులాల, మతాల వల్ల నీకు ఓటమి తప్పదంటు ఒకరిపై మరోకరికి వర్గం పోరు రేత్తిస్తున్నారు.ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఒక పార్టిలోఐప్యాక్ అంటు టెక్షన్ పెట్టడము, మరొక పార్టిలో నీ ప్రత్యర్థిపై గెలువలేవు,. గెలిచే గుర్రము కావాలంటే మరొకరికి అస్థానము కట్టబెట్టుతున్నారు.ఇలా రెండు ప్రదాన ప్రాంతీయ పార్టి దొందు దొందే అనే రీతిలో సాగుతుంటే వాటి తీరును చూస్తున్న జనము చీ కొట్టుతున్నారు. ఇలాంటి తరుణంలో జాతీయ పార్టిలవైపు జనము చూస్తున్నారు. అలాంటిదే నంద్యాలలో జరుగుతోంది.నంద్యాలల్లో వైసిపి అసమ్మతి పోరుతో వీడికి ఎకా 7రు అక్కడున్న జెట్‌పిటిసి సభ్యులు గోకుల్‌రెడ్డి నాన్ లోకల్ నాయకుల వల్ల నంద్యాల అబివృద్ధి జరుగదని లోకల్ నాయకత్వము కావాలంటూ అదిష్టానము వద్ద టికెట్టు కావాలంటు దరాఖాస్తు చేసుకున్నారు.ఇక్కడ బస్సు యాత్రలో అబివృద్ధిని ప్రజలకు వివరించడము మాని చాలెంజ్ చేస్తు ఇండియా పాకిస్తాన్ అంటు రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని గోకుల్‌రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెల్లారు. అలాగే ఇక్కడ మమ్ములు ఊరు విడిపించే మగాల్లు లేరని చాలెంజ్ చేయడము వెనుక అ ంతర్యము ఏమిటిని అయన ప్రశ్నిస్తు శాంతి యాత్ర, మౌనదీక్ష చేపట్టడానికి పూనుకోగా సొంత పార్టి మనిషిని ఇంట్లో నుండి బయటకు రాకుండా పోలీసు వలయము ఏర్పాటు చేశారు .ఇలా అ పార్టి అసమ్మతితో ఉక్కిరిబిక్కిరి అవుతుంటే ఇక తెలుగు దేశం పార్టిలలో మా త్రము టికెట్టు కుమ్ములాట సాగుతుంది. నేను కష్ట కాలంలో పార్టికి అండగా ఉండి కార్యకర్తలను కాపాడితే చివరి 3 మాసాల సమయంలో టికెట్టు ఇంచార్జి బాద్యతలు ఫరూక్‌కు అప్పగించడముపై గత ఇంచార్జి భూమా గుర్రుమంటున్నాడు. అయన శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో పార్టి గతంలో చేసిన అబివృద్ధిని చూపిస్తు ఒంటరిగా ప్రచారము చేస్తున్నారు. టికెట్టు కూడా నాదే అనే రీతిలో అయన సాగుతున్నారు. ఇటీవల బిజేపి పార్టి మదును 2024 ఎన్నికల అభ్యర్థిగా ప్రకటించింది.దీనితో అయన సేవా కార్యక్రమాలను మరింత ఉధృతము చేశారు. అందులో బాగంగా ఇటీవల అపార్టి రాష్ట్ర అద్యక్షరాలు పురందేశ్వరీ రావడము అబిరుచి మధుపై నంద్యాల ప్రజలకు మరింత నమ్మకము పెరిగింది.అమె ర్యాలీలో జనము తండోపతండాలు కదలి రావడముతో నంద్యాల, అబిరుచి మదుపై జనము చూపు పడింది. నిత్యము కుమ్ములాడునే పార్టిల కంటే కేంద్రము అదికారము ఉన్న పార్టి,

అలాగే 2024లో కూడా ముచ్చటగా మూడవ సారి అదికారమను చేపట్ట బోతున్న పార్టి కావడముతో నంద్యాల ప్రజలను అపార్టి అభ్యర్థి అబిరుచి మధును అదికముగా అదరిస్తున్నారు. నంద్యాలలో అర్యవైశ్యులంతా బిజేపి వైపు దృష్టి పెట్టారు. నంద్యాలలో అదికశాతము ఓట్టు అర్యవైశ్యులవి ఉన్నాయి.దీనికి తోడు రెండు ప్రాంతీయ పార్టిలు రెండు ఒక్కటే అనే రీతిలో ప్రజలు అలోచనలో పడ్డారు. ఇటీవల అ రెండు పార్టిలకు చెందిన సీరియర్ నాయకుల రహస్య మంతాలపై ప్రజలను చర్చించుకుంటున్నారు. ఇక్కడ మన ముందు ఒకరిపై మరోకరు దూషించుకోవడము అటుతర్వాత రహస్య ప్రదేశాల్లో మాట్లాడుకుంటున్నారనే వానదలు బలంగా ప్రజలోలకి వెల్లి పోయాయి.అందుకు రెండింటికి ప్రపత్యామ్నాయంగా ఉన్న అభ్యర్థి బిజేపి మదు అందుకే నంద్యాలలో ఓటర్లు ఈ సారి జాతీయ పార్టిల వైపు చేస్తున్నారు దీనికి తోడు కాంగ్రెస్ పార్టి ఇంత వరకు అభ్యర్థిని చూపలేదు. బిపేపి ఏకంగ నెల రోజుల క్రితమే అబిరుచి మదును ప్రకటించడము అయన ప్రజల్లో దూసుకుపోతున్నారు. అందుకు అయన చేస్తున్నాకార్యక్రమాలకు జనాల్లో విపరితమైన క్రేజీ ఉంది. మొత్తం మీత నంద్యాల ప్రజలు చూపి బిజేపిపై పడిందని చెప్పక తప్పదు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నీటి మూటలేనా ముఖ్యమంత్రి గారు

నంద్యాల విద్య, జనవరి 29, ప్రభాతవార్త: మీ నాలుగున్నర సంవత్సరాల ప్రభుత్వ హయాంలో ఉద్యోగులను ఉపాధ్యాయులను అప్పుల పేరుతో వేధించి హింసించటమే కాకుండా మాకు ఇచ్చిన హామిలు నీటి ముటలుగా మిగిలాయని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈపూరి వెంకట గోపాలకష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్ బాషలు పేర్కొన్నారు. సోమవారం ఎస్టీయు భవన్‌లో కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు అజామ్ బేగ్, మౌలాలి అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. మీరు ఇచ్చిన హామిలు నీటి మూటలుగా మిగిలాయని రాబోయే ఎన్నికల్లో మా సత్తా ఏమిటో చూపిస్తామని సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణ, కరువు భత్యం, వేతన సవరణ, బకాయిలు, 12వ పిఆర్‌సి వంటి అంశాలపై ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా చర్చించి ఉద్యోగులకు ఇచ్చిన హామిలు నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ విద్యావిధానం పేరుతో ఉపాధ్యాయుల సంఖ్యను భారీగా తగ్గించి పనిభారం పెంచడం తగదన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఒక్క డిఎస్సి నోటిఫికేషన్ లేదని అరోపించారు. కార్యక్రమంలో శివప్రసాద్, నాగేంద్ర, నారాయణ స్వామి, మస్తాన్ బాషా, సురేష్ అప్ప వెంకటేశ్వర్‌రెడ్డి, నరసింహారావు, రవీంద్రారెడ్డి అమీర్, సుబ్బయ్య, నూరుల్లా, విశ్వనాథ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో రైతుసదస్సు

గోనెగండ్ల,జనవరి 29,ప్రభాతవార్త : కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి వారి ఆద్వర్యంలో జెసి దివాకర్‌రెడ్డి వ్యవసాయ కళాశాల,అనం తపురంకు చెందిన వ్యవసాయ విద్యార్థినులు గోనెగండ్లలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఏడిఎ ఎస్.ఎం.డి ఖాద్రీ హాజరయ్యారు. వీరితో పాటు కార్యక్రమ సమన్వ య కర్త,కృషి విజ్ఞాన కేంద్రం డా.పి సుజాతమ్మ,సీనియర్ అగ్రాన మిస్ట్ శ్రీధర్,కోరమాండల్ ఫర్టిలైజర్స్ డా.టి చందన,సేల్స్ ఆఫీసర్ రఘుకుమార్ విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థినీలు సమీకృత వ్యవసాయం,సెంద్రీయ వ్యవసాయం,హైడ్రోఫోనిక్స్ ద్వారా సాగు,వర్షపు నీటిని ఆదా చేయడం, నీటి కుంటలు,నానో ఎరువులు మొదలగు వాటిపై వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు తమ వ్యవసాయ విద్యలో భాగంగా రైతులతో కలిసి చేపట్టిన కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. చివరగా పంటల సాగులో రైతులకు గల సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు.

పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలు చెల్లించాలి

ఆదోని రూరల్,జనవరి 29,ప్రభాతవార్త : 16వారాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న అన్నారు. సోమవారం ఉపాధి హామీ ఏపిఓ చంద్రశేఖర్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వారాలుగా పనిచేసిన కూలీలకు ఉపాధి వేతన బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కరువు మండలంగా ప్రకటించిన ఉపాధి హామీ పనిదినాలు 50రోజులు అదనంగా రావాల్సినవి ఇంకా రాలేదన్నారు. వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలో ఉపాధి వేతనాలు కూలీల ఖాతాల్లో జమచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి రంగనాథ్,మండల కమిటీ సభ్యులు అబ్దుల్ రెహమాన్,రామప్ప,జి కర్ణ,నరసింహులు,ఉపాధి హామీ మేటీలు శంకరప్ప,చిన్న మూకప్ప పాల్గొన్నారు.

కార్మిక నేతలకు సన్మానం

చాగలమర్రి,జనవరి29,ప్రభాతవార్త: మండల కేంద్రమైన చాగలమర్రిలోని చాగలమ్మ ఆలయ ప్రాంగణంలో కార్మిక నేతలైన మండల హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు,సీపీఎం నాయకులు గుత్తి నరసింహులు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ ఏఐటీయుసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ, చాగలమర్రి మండల పారిశుద్ధ్య కార్మికుల సంఘం అధ్యక్షురాలు సునీతలను అంగన్‌వాడీ,ఏఐటీయుసీ నాయకురాళ్లు,అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం శాలువలు కప్పి పూలమాలలతో సత్కరించారు.సమ్మెలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు,వినూత్న నిరసన కార్యక్రమాల్లో వీరు అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించిన సహాయ సహకారాలు అందించినందుకు సత్కరించామన్నారు.అలాగే విజయవాలోని ధర్నా చౌక్ వద్ద ఆమరణ నిరాహార దీక్షలో ఏడు రోజులు పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్ల సాధనకై దీక్షల్లో పాల్గొన్న స్టేట్ కౌన్సిలర్ చంద్రకళను అభినందించారు.42 రోజులు చేస్తున్న దీక్షలను దృష్టిలో ఉంచుకుని పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేసిన పాత్రికేయులందరికి కృతజ్ఞతలు తెలిపారు.సమ్మె సమంలో వారు చేసిన కృషి మరువలేమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకురాళ్లు హసీనా,వహీదా,సుజాత,ఇందుమతి,జ్ఞానపురం భాగ్యకుమారి,హసనమ్మ,జాన్‌బీబీ,అహల్య, సుబ్బలక్ష్మమ్మ,సహాయకురాళ్లు గుర్రమ్మ,జ్యోతి,మేరీ,సుజాత,పద్మావతి,గౌరి,భార్గవి,మాబుచాన్,దిల్‌షాద్ పాల్గొన్నారు.

సస్య రక్షణతో అధిక దిగుబడులు

చాగలమర్రి,జనవరి29,ప్రభాతవార్త: సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చునని డిప్లమా అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఫర్ ఇనిస్టిట్యూట్ డీలర్స్ సభ్యులకు సీడ్ సజ్జ ప్రొడక్షన్ పోగ్రామ్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్లమా చేసిన డీలర్లు వ్యవసాయ విస్తరణ సేవలకై ఉత్పాదకత,వర్తకులకు సేవా యోగ్యత శిక్షణ కార్యక్రమం ఇచ్చారు.ఇందులో భాగంగా మండలంలోని దీవనిపెంట,శెట్టివీడు తదితర ప్రాంతాల్లోని సజ్జ,మొక్కజొన్న సీడు పంటల పై అవగాహన కార్యక్రమాన్ని ఫెసిలిటర్ యోగిరెడ్డి పంటల పై సస్యరక్షణ,పురుగు మందు నివారణ,పంటల ఉత్పత్తుల గురించి పలు కార్యక్రమాలు నిర్వహించారు.సీడు పంటల యొక్క యాజమాన్యం,కాల వ్యవధి,చీడపీడల తెగుళ్లు,వాతావరణ అనుకూలత గురించి సభ్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విత్తన కంపెనీ బ్రీడర్ మేనేజర్ పవన్,రహంతుల్లా బాషా,చాగలమర్రి ఫెస్టిసైడ్స్ డీలర్లు రవి,సల్ల నాగరాజు,ప్రసాదరెడ్డి,బ్రహ్మయ్య,చంద్రమౌలీశ్వరరెడ్డి,రాజశేఖర్‌రెడ్డి, నాగేంద్ర,బాబు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు ఏఎస్‌లకు గాయాలు

బేతంచెర్ల,జనవరి29,ప్రభాతవార్త: మండల పరిధిలోని బిల్లసర్గం గుహల వద్దకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభోత్సవానికి వస్తాడని బందోబస్తు నిర్వహించేందుకు వచ్చిన ఇద్దరు ఏఎస్ఐలు ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో సోమవారం తీవ్ర గాయాలకు గురయ్యారు.నందివర్గం పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐలు కృష్ణారెడ్డి,ఫజల్ ఆర్థిక మంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు బందోబస్తు నిర్వహించేందుకు హాజరయ్యారు.ఇందులో భాగంగా బిల్లసర్గం గుహల వద్ద విధులు నిర్వహించేందుకు వెలుతుండగా రహదారిలో గుత్తేదారులు దుమ్ము లేయకుండా నీరు వదలడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడింది.దీంతో కృష్ణారెడ్డికి ఎడమ చేయి విరగడంతోపాటు తీవ్ర గాయాలయ్యాయి.అలాగే ఫజల్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి.ఇరువురిని వైద్య చికిత్స కోసం 108లో కర్నూలుకు తరలించారు.బిల్లసర్గం గుహలు ప్రారంభమవుతాయని గుత్తేదారులకు ముందుగానే సమాచారం ఉన్న రహదారిని పూర్తి చేయకపోవడంతో ఈ సమస్య తలెత్తిందని పలువురు వాపోయారు.ఇప్పటికైనా రహదారి గుత్తేదారు పనులు పూర్తి చేయాలని గ్రామస్థులతోపాటు పర్యాటకులు కోరుతున్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

వగరూరు(మంత్రాలయం),జనవరి 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని వగరూరులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విధ్యార్థినీ,విద్యార్థులకు వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు.ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ ట్యాబ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విధ్యార్థులు తమ ప్రతిభను కనపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురువ లింగారెడ్డి,వీరారెడ్డి,జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలి - కాటసాని ఓబుళరెడ్డి

బనగానపల్లె,జనవరి29,ప్రభాతవార్త: క్రీడలు శారీక ధారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,వైసీపీ బనగానపల్లె నియోజకవర్గ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డిలు తెలిపారు.ఆదుదాం ఆంధ్రా నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు జరిగాయి.సోమవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ముగింపు వేడుకలు ఎంపిడివో శివరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి పాల్గొన్నారు.అనంతరం విజేతలకు మెమొంటోలు,పతకాలను బహుకరించారు.క్రికెట్ పోటీలో ప్రథమ విజేతగా సచివాలయం-4,రెండవ విజేతగా చింతలాయిపల్లె,మూడవ విజేతగా క్రికెట్ మహిళా విభాగం నందు ప్రథమ విజేతగా కోవెలకుంట్ల-4,ద్వితీయ విజేతగా పసుపల,తృతీయ విజేతగా కానాల,బ్యాడ్మింటన్ పురుషుల పోటీల్లో కోవెలకుంట్ల-5,రెండవది ఐకే పేట,తృతీయ విజేతగా తిమ్మనాయునిపేట,మహిళా విభాగం నందు విజేతలుగా సచివాలయం-3,రెండవ

ఫిబ్రవరి 5 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

నంద్యాల విద్య, జనవరి 29, ప్రభాతవార్తః రాష్ట్రంలోను, ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి నెలలో ప్రారంభం అవుతున్నాయి. ఇందుకు ముందుగానే వచ్చే నెల ఫిబ్రవరి 5 నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల కోసం అధికారులతో సమన్వయ కమిటీని నిర్వహించారు. డిఆర్వో మధుసూధన్‌రావు, డివిఈఓ జమీర్‌పాషా, పరీక్షల కమిటీ సభ్యులు పరమేశ్వర్‌రెడ్డి, లాలప్ప, ప్రభు ఇతర అధికారులు మాట్లాడారు. ఫిబ్రవరి 5 నుంచి ఒకేషనల్ విద్యార్థులకు, ఫిబ్రవరి 11 నుంచి జనరల్, రెగ్యులర్ విద్యారులకు ప్రాక్టికల్ నిర్వహించబడును, ఫిబ్రవరి 20వ తేది వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. ఈపరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రాక్టికల్స్‌లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సూచించాలని పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని అయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మతి భ్రమించింది...

: వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ

ఆదోనిటౌన్, జనవరి29, ప్రభాతవార్త; మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడికి మతి భ్రించిందని, పసలేని ఆరోపణలు చేస్తున్నారని వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు సోమవారం వెల్లాల మధుసూదనశర్మ విలేకరులతో మాట్లాడారు. ఆదివారం పత్తికొండలో టీడీపీ నిర్వహించిన తెలుగుదేశం పిలుస్తోంది.. రా కదలిరా అనే కార్యక్రమానికి సరైన స్పందన లేకపోవడంతో మతిభ్రమించి మా నాయకులు, వై.సాయిప్రసాద్‌రెడ్డిపైన, యువనేత జయమనోజ్‌రెడ్డిపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం చూస్తుంటే చంద్రబాబును చూసి జాలేస్తుందన్నారు. ఎందుకంటే ఆయన కొడుకు నారా లోకేష్ కంటే కూడా వయసులో చాలా చిన్నవాడైన జయమనోజ్‌రెడ్డిపైన అనుచిత నిరాధార ఆరోపణలు చేయడం నిజంగా చంద్రబాబుస్థాయికి తగదని హితవు పలికారు. ఆదోని టీడీపీలో నాయకత్వం లేక పార్టీ టికెట్ ఎవరికి వస్తుందో తెలియక అయోమయంలో ఉన్నారని, ముందు ఆదోనిలో మీ పార్టీ పరిస్థితిని పరిశీలించుకోవాలని మధుసూదనశర్మ సూచించారు. ఆదోని నియోజకవర్గంలో మా యువనేత జయమనోజ్‌రెడ్డికి ఉన్న ప్రజాబలం చూసి ఓర్వలేక ఆదోని టీడీపీ నాయకులు ఏవేవో పిచ్చిరాతలు రాసి ఇస్తే వాటిని తన స్థాయి మరిచి బహిరంగ వేదికపై చదవడం చంద్రబాబులాంటి నాయకుడికి తగదన్నారు. చంద్రబాబులాంటి నాయకుడిని విమర్శించేస్థాయి నాది కాకపోయినా యువ నాయకుడు అయిన జయమనోజ్‌రెడ్డిపైన చంద్రబాబు చేసిన విమర్శలు చూశాక బాధగా అనిపించి సమాధానం చెప్పాల్సి వచ్చిందన్నారు. ఆదోనిలో మళ్లీ సాయిప్రసాద్‌రెడ్డి గెలవబోతున్నారని మీడియా, సోషల్ మీడియా ద్వారా వచ్చే వార్తలను చూసి తట్టుకోలేక చంద్రబాబునాయుడు పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇలాంటి ఆరోపనలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి టీడీపీని ప్రతిపక్షంలో ఉంచుతారని చెప్పారు.

పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి పెంచకూడదు...

-పరీక్ష పే చర్చా కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



నంద్యాల విద్య, జనవరి 29, ప్రభాతవార్తః పరీక్షల సమయంలో విద్యార్థులు తల్లిదండ్రులు చదువుకునే పిల్లలపై ఒత్తిడిలేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. సోమవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన పరీక్షపై చర్చాకార్యక్రమం ఢిల్లీలోని భారత మండపంలో నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రతి జిల్లాలోని విద్యార్థులు కూడ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా టీచర్లు చూడాలన్నారు. పరీక్షలు రాసే చిన్నారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈచర్చా కార్యక్రమం ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో 25 సూత్రాలను తెలిపారు, పరీక్షలు పండుగలాంటివి ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని పరీక్షలకు ఎంత సిద్ధంగా ఉన్నారో పరీక్షిస్తాయి తప్ప జీవితాన్ని కాదు అన్నారు. నవ్వుతూ పరీక్ష హాల్‌లోకి వెళ్లండి నవ్వుతూ బయటకు రండి. జ్ఞానం శాశ్వతమైనది దాన్ని అందుకోవాలని సూచించారు. మీతో మీరే పోటిపడాలన్నారు. సమయం మీ సొంతం సత్యం చేసుకోవాలని సూచించారు. టెక్నాలజి గొప్ప గురువు దాన్ని సొంతం చేసుకోండి. మీరు శక్తివంచన లేకుండా పనిచేయాలంటే తగిన విశ్రాంతి అవసరం అన్నారు. అభ్యాసంతో పెరుగుతుంది ఆత్మవిశ్వాసం అన్నారు. కాపీ కొట్టవద్దు మీ తెలివి ముద్దు సమాధానం పత్రం ముందుకు సాగిపోయింది మీరు కూడ ముందుకు సాగండి. యోగా మీలో మార్పుచేస్తుంది నిరంతరం సాధన చేయాలని విద్యార్థులకు ప్రధాని సూచించారు. పరీక్షపై చర్చాకార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది. కార్యక్రమంలో వివిధ జిల్లాల విద్యార్థులు, రాష్ట్ర ఉన్నతాధికారులు, ఎంఈఓలు, జిల్లా విద్యాశాఖాధికారులు, అధ్యాపకులు అందరు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు ఘనస్వాగతం

-కాంగ్రెస్‌లోకి షర్మిల రాకతో జగన్‌రెడ్డికి వణుకు

-నంద్యాల జిల్లా పార్లమెంటు అధ్యక్షులు లక్ష్మీనరసింహా యాదవ్

ఆళ్లగడ్డ, జనవరి 29, ప్రభాతవార్తః కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల కడప కర్యాకర్తల సమావేశం ముగించుకొని నంద్యాల, కర్నూలు పార్లమెంటరీ సమావేశాలకు వెళ్తున్న సందర్భంగా సోమవారం ఆళ్లగడ్డ నియోజకవర్గ నాయకులు బరగోడ్ల వుశేన్‌బాష అధ్వర్యంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అధ్యక్షులు జంగిటి లక్ష్మీనరసింహాయాదవ్, శంషులక్, కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జంగిటి లక్ష్మీనరసింహాయాదవ్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఇచ్చాపురం నుండి కర్నూలు వరకు కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపేందుకు మొట్టమొదటి సారిగా నంద్యాల కర్నూలు జిల్లా కార్యకర్తల సమావేశాలకు హాజరవుతున్నర సందర్భంగా ఆళ్లగడ్డలో ఘనస్వాగతం పలకడం జరిగిందన్నారు. షర్మిల కాంగ్రెస్‌పార్టీలో చేరినప్పటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి వణుకు పుట్టిందన్నారు. షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ ఆస్తులకు, కుటుంబానికి మాత్రమే వారసుడని, రాజకీయంగా నిజమైన వారసురాలు షర్మల నెనన్నారు. దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఒక కాంగ్రెస్‌తోనే సాధ్యమని మొన్న కర్నాటకలో, నిన్న తెలంగాణలో మాదిరిగా 2024లో ఎపీలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందన్నారు. షర్మిల వెంట నడిచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించండి

- హొళగుందలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

- కర్నూలు కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్‌వి విజయమనోహరి

హొళగుంద,జనవరి 29,ప్రభాతవార్త : హొళగుంద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని కర్నూలు కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్‌వి విజయమనోహరి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన హొళగుందలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్‌వి విజయమనోహరి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ, సింగిల్‌విండో అధ్యక్షులు మేలిగిరి మల్లికార్జునలు ముఖ్యఅతిథులుగా హాజరై రిబ్బన్‌కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మేలిగిరి మల్లికార్జున మాట్లాడుతూ హొళగుంద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 14-10-1921నుండి ప్రారంభమై నేటికి 102సం॥లు అయ్యిందన్నారు. నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా హొళగుంద సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు పంపాపతి,ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా,డిసిఓ రామాంజనేయులు,సిఈఓ రామాంజనేయులు,జిఎం విజయ్‌కుమార్,ఏజిఎం సయిదా సుల్తాన్,డైరెక్టర్ రాఘవేంద్ర,డిఈఎం నాగిరెడ్డి,మేనేజర్ రవిప్రకాష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయమనోహరి మాట్లాడుతూ హొళగుంద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతునేస్తం,రాజన్న చేయూత,క్రాప్‌లోన్ మొత్తం కలిపి 2023-24కు రూ.4.5కోట్లు రైతులకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. సంఘం నుండి మొత్తం రూ.20కోట్లను రుణాలుగా ఇవ్వడం జరిగిందన్నారు. సంఘం యొక్క మొత్తం సభ్యులు 2081 అందులో 1080సభ్యులకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. సంఘం రుణాలే కాకుండ ప్రధాన మంత్రి జనహౌస్‌ది కేంద్రం హొళగుందలో ప్రారంభించారు. అలాగే సిఎస్‌సి సేవలు కూడా అందిస్తున్నామన్నారు. బంగారు రుణాలు కూడా ఇవ్వడానికి అవకాశం కల్పిస్తూ మరియు సంఘంనకు నూతన ఏసి గోడౌన్ నిర్మించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం చైర్మన్‌ను,బ్యాంకు సిబ్బంది సింగల్‌విండ్ చైర్మన్ మల్లికార్జున శాలువా,పూలమాలతో సన్మానించారు. అనంతరం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన షేక్షావలి,షాషావలి దర్గాలో చైర్మన్ విజయమనోహరి సిబ్బందితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వినర్ షఫీవుల్లా,ఆలూరు నియోజకవర్గంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు అర్థగేరి శ్రీనివాసులు,మల్లికార్జున,వ్యవసాయ బోర్డు అడ్వైజరింగ్ చైర్మన్ ఇంగళదహాల్ మల్లికార్జున, కోగిలతోట శేషప్ప,వైస్ ఎంపిపి భర్త సింధువళం హనుమప్ప,వైకాపా యువ నాయకులు దర్గప్ప,ఎస్‌కెగిరి, రంగస్వామి,దొడ్డబసప్ప,ఎల్లార్తి ప్రజాసేవకుడు మల్లికార్జున,లక్ష్మీకాంత్,కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్, మల్లికార్జునరెడ్డి,కురువ తిక్కన్న,సిద్దయ్య,గొల్లపుడి వెంకటేష్,ఎంపిటిసి మల్లయ్య,సర్పంచ్‌లు,కెడిసిసి డైరెక్టర్లు,సీఈఓ నీలకంఠ,బసవ,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రవీంద్ర

నంద్యాల క్రైం, జనవరి 29, ప్రభాతవార్త: నంద్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్‌గా జి.రవీంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా నంద్యాల తాలూకా రూరల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న రవీంద్ర జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీని పోలీసు కార్యాలయంలో పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

రెండు జిల్లాల సరిహద్దులో ముమ్మరంగా తనీఖీలు

ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు

ఆత్మకూరు జనవరి29,ప్రభాతవార్త: రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని కర్నూలు-నంద్యాల జిల్లాల సరిహద్దులోని చెక్‌పోస్టుల వద్ద వాహనాలను డిఎస్పీ శ్రీనివాసరావు తనీఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని బ్రహ్మణ కొట్కూరు గ్రామ సమీపంలోని రాయల్‌ప్యాలెస్ వద్ద ఇంటర్ జిల్లా చెక్‌పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనాలలో అక్రమంగా మద్యం, డబ్బు, ఇతర వాటిపైన అక్రమ రవాణ చేస్తున్న అక్రమణాలను అరికట్టే విదంగా డివిజన్ స్థాయి పోలీసు సిబ్బంది పనిచేయాలని తెలియజేశారు. కర్నూలు జిల్లా నుంచి నంద్యాల వైపు వచ్చే ప్రతి వాహనాని నిలిపి తనీఖీ చేయాలని బ్రహ్మకొట్కూరు ఎస్ఐ నాగార్జునకు ఆదేశాలు జారీ చేశారు. ఏదైన అనుమాన స్పదంగా కనిపిస్తే సంబందిత అధికారులకు సమాచారం అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పోలీసు సబ్ డివిజన్ పరిధిలో దౌర్జన్యాలు, దాడులు, అక్రమాలకు పాల్పడుతున్న నేర చరిత్ర ఉన్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచే విదంగా పోలీసు సిబ్బంది ముందుండాలని తెలియజేశారు.

సిద్ధం కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేద్దాం

వెల్దుర్తి,జనవరి29,ప్రభాతవార్త : అనంతపురం సరిహద్దుల్లో ఫిబ్రవరి10న నిర్వహించే సిద్ధం కార్యక్రమాన్ని వైకాపా పార్టీ శ్రేణులంతా సమిష్టిగా విజయవంతం చేద్దామని రాష్ట్ర మంత్రులు పిలుపునిచ్చారు.తిరుపతి పి.ఎల్.ఆర్ కన్వెన్షన్‌లో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ రీజియన్ పార్టీ క్యాడర్ మీటింగ్ సన్నాహాక సమావేశంలో రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి,డిప్యూటీ సిఎం ఆంజాద్‌బాష,ఆర్‌కె రోజా,ఉషశ్రీచరణ్,ఎంఎల్‌సి గంగుల ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి,సహాచర ఎమ్మెల్యేలతో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి10న అనంతపురం సరిహద్దులో జరగబోయే సిద్ధం కార్యక్రమానికి రాయలసీమలోని అన్ని ప్రాంతాల నుంచి వైకాపా నాయకులు,కార్యకర్తలు,సచివాలయం కన్వీనర్లు,గృహసారథులు అత్యధికంగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పత్తికొండ నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులంతా సిద్ధం కార్యక్రమ విజయానికి సంసిద్ధంగా ఉన్నామని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఈ సందర్భంగా అన్నారు.

బంగారు, వెండి పుష్పాలు సమర్పణ

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి29,ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు సోమవారంనాడు హైదరబాధ్ వాస్తవ్యులు మురళీ కుటుంబ సభ్యులతో కలసి 82 గ్రాములతో 8 నెంబర్లు తామర పువ్వు డిజైన్‌తో కలిగిన బంగారు పుష్పాలను మరియు 40గ్రాములతో 110 నెంబర్లు గల వెండి చిన్నపుష్పాలను ఆలయ ప్రాంగణంలో ఏఈఓ మోహన్,పర్యవేక్షకులు స్వాములుకు అందజేయడం జరిగింది.వీటి తయారికి సుమారు రూ.5.45 లక్షలతో తయారు చేయించడం జరిగిందని దాత తెలిపారు.ఈ సమర్పణ అనంతరం దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను,ప్రసాదాలను అందజేయడం జరిగింది.

ప్రజావినతులపై ప్రత్యేక దృష్టిసారించండి : డిఆర్వో పుల్లయ్య

నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధిః జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా వినతులపై ప్రత్యేక దృష్టిసారించి నిర్ణిత కాలపరిమితిలోగ పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి బి పుల్లయ్య సంబంధిత అధికారులకు సూచించారు. సోవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్‌సెంటనరీ హాల్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టిసారించి నిర్ణిత గడువులోగ పరిష్కరించాలన్నారు. ధరఖాస్తులన్నింటిని విత్‌న్ ఎస్ఎల్ఎలోగా ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. ఏ ఒక్కధరఖాస్తు బియాండ్ఎస్ఎల్‌లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులు రెండు రోజుల్లో క్లియర్ చేయాలని డిఆర్వో సంబంధిత అధికారులను అదేశించారు. గోస్పాడు మండల యాళ్లురు గ్రామ నివాసి దూదేకుల సిద్దయ్య తనకు ఎడమకాలు, ఎడమ చేయి లేదని వికలాంగత్వ సర్టిఫికెట్ కూడ ఉందని తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని ధరఖాస్తు చేసుకున్నారు. గడివేముల మండలం పెసరవాయి గ్రామ నివాసి తన తండ్రి మరణించాడని తనకున్న సర్వేనం.58లో 2.32 సెంట్లు, 59లో 2.15 సెంట్లు ఉందని సదరు స్థలాన్ని పాస్ బుక్‌లో మా తల్లిపేరు ఎక్కించి ఇవ్వాలని డిఆర్వోకు ధరఖాస్తు సమర్పించుకున్నారు. పాతకందుకూరు నివాసితుడు సందరరాజు తనకు 2022 ఫిబ్రవరి మాసం నుండి వృద్ధాప్య పెన్షన్ అగిపోయిందని తన కుమారుడు కారు కొన్నందున పెన్షన్ నిలిచిపోయిందని బియ్యం కార్డులో తన కుమారునిపేరు తొలగించాలని కోరుతూ ధరఖాస్తు చేసుకుకున్నారు. ఈకార్యక్రమంలో 187 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవిన్యూ అధికారికి ఆర్జీలు సమర్పించారు. ఈసమస్యలన్ని విత్‌న్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు అదేశాలు జారీచేశారు.

స్పందన అర్జీలు గడువులోపు పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ

ఆదోని రూరల్,జనవరి 29,ప్రభాతవార్త : స్పందనలో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించకుండ స్పందన అర్జీలను నాణ్యతగా గడువులోపు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ సూచించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ సమస్యలు నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఏదైన సమస్యలుంటే ఏడాది లోపు ఆ మండలంలో ఒక రీసర్వే ఉప తహశీల్దార్‌ను ప్రభుత్వం నియమించిందని వారికి అపిల్ ద్వారా దరఖాస్తు చేసుకుని సమస్యను పరిష్కరించవచ్చన్నారు. అనంతరం ఆదోని డివిజన్‌లో ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి గోవింద్ సింగ్,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌సర్వేయర్ వేణు సూర్య,శ్రీనివాసులు,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, డిఎల్‌పిఓ కార్యాలయ పరిపాలనాధికారిఇ వీరభద్రప్ప,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్,ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆర్టీఓ నాగేంద్ర,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ,ఉప తహశీల్దార్లు కౌసర్‌భాను, పెద్దయ్య తదితరులున్నారు.

గోవులను పరిరక్షించుకోవడము మనందరి బాధ్యత-అబిరుచిమదు

నంద్యాల, జనవరి 29,ప్రభాతవార్తప్రతినిధి : మనము ఉన్నది హిందూ దేశములో అలాంటి దేశము గోమాతను పూజించి అనుగ్రహము పొందడము మన దర్మము అందుకే గోవులను పరిరక్షించుకుందామని నంద్యాల బిజేపి పార్టి ఇంచార్జి అబిరుచి మధు పిలుపు నిచ్చారు. సోమవారము బృందావనము గోశాల వద్ద ఉన్న గోవులను అయన పూజించారు.,అనంతరము గోశాల నిర్వహ కోసం అక్కడున్న గోశాల వ్యవస్థాపకుడు బసవరాజుకు రు 10000నదును అందించారు. ప్రస్తుతము గోశాల గౌరవాద్యక్షలుగా మదు కొనసాగుతున్నారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ హిందువులందరు గోవులను నిత్యము పూజిస్తుంటారు ముఖ్యంగా మహిళలు అత్యదికముగా గోవులను అరాదించి అనుగ్రహము పొందుతారు అలాంటి గోవులను సంరక్షించుకోవడానికి ఇలాంటి గోశాలను కాపాడుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో నంద్యాల పట్టణ బిజేపి అద్యక్షులు కౌట్టి చంద్రశేఖరు,లక్ష్మిరెడ్డి,ఉపేంద్రనాదరెడ్డి, సాయిరాం, సుదర్శణరెడ్డి కేతుపల్లి చంద్రశేఖరు, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి చూపకుండా నీలిషికారీలను అరెస్టు చేయడం అన్యాయం : మాండ్ర

నందికొట్కూరుటౌన్, జనవరి 29, ప్రభాతవార్త : పట్టణంలోని నీలిషికారీలకు ఉపాధి చూపకుండా సారా విక్రయం పేరుతో వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం అన్యాయమని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని నీలిషికారీ కాలనీలో వారి కుల దేవత దేవాలయ నిర్మాణానికి మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డిలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాస్యులైన నీలిషికారీలు యేళ్ల తరబడి వారి పూర్వీకుల ఆచార సాంప్రదాయాలను పాటిస్తున్నారని, వారికి వైసీపీ ప్రభుత్వం ఎలాంటి ఉపాధి మార్గాలు చూపలేదన్నారు. పైగా మద్యం వ్యాపారంలో తమకు నీలి షికారీలు అడ్డు వస్తున్నారని, వారిపై దాడులు నిర్వహించి సారా తయారీ పేరుతో వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఉపాధి మార్గం చూపితే షికారీలు సారా తయారీని పూర్తి స్థాయిలో బంద్ చేసే వారన్నారు. నీలిషికారీ కాలనీల్లో సమస్యలు తిష్ట వేశాయన్నారు. దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందజేస్తామని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే షికారీ యువతకు ఉపాధి చూపడంతో పాటు, వారి పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు విద్యనభ్యసించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి గిత్త జయసూర్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, శాతనకోట రామిరెడ్డి, రవి కుమార్, భాస్కరరెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, మూర్తుజావలి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునీకరించిన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన

బేతంచెర్ల,జనవరి29,ప్రభాతవార్త: పట్టణంలోని ఆధునీకరించిన పోలీస్‌స్టేషన్‌ను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,డీఐజీ సెంథిల్ కుమార్,ఎస్పీ రఘువీర్‌రెడ్డిలతో కలిసి సోమవారం ప్రారంభించారు.అలాగే పోలీస్ సంక్షేమ నిధి నుండి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించడం జరిగింది.ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకోవడంతోపాటు ప్రస్తుత కాలానుగుణంగా స్టేషన్‌ను ఆధునీకరించడం పట్ల డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,సీఐ ప్రియతమ్‌రెడ్డిలను ఆర్థిక మంత్రితోపాటు అధికారులు అభినందించారు.వారితోపాటు అడిషనల్